www.aksharadarbar.com
మంగళవారం 29, అక్టోబర్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :225 | పేజీలు : 06 | వెల : 05

దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇండ్లు..

- నవంబర్ 1, 2 తేదీల్లో పథకం ప్రారంభం
- మొదటి దఫాలో నియోజకవర్గానికి 3,500 ఇండ్లు
- విడతల వారీగా అర్హులందరికీ మంజూరు
- పత్తి కొనుగోళ్లల్లో రైతులకు ఇబ్బందులు కలగొద్దు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- ఖమ్మం జిల్లా తిర్మలాయపాలెం మండలంలో పర్యటన

04

మహర్దశ

- మానుకోట అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ (ముడా) పరిధిలో 159 గ్రామాలు
- భూపాలపల్లి అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ (బుడా) పరిధిలో 221..
- జనగామ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (జుడా) పరిధిలో 133 గ్రామాలు
- నోటిఫికేషన్ జారీచేసిన ప్రభుత్వం
- పరిపాలన, అభివృద్ధి అంశాల్లో మరో కీలక ముందడుగు
- హర్షం వ్యక్తంచేస్తున్న మూడు జిల్లాల ప్రజలు

పట్టణ అభివృద్ధి ప్రాధికారిక సంస్థలకు సర్కార్ గ్రీన్‌సిగ్నల్

ఉమ్మడి వరంగల్‌లో మానుకోట, భూపాలపల్లి, జనగామ జిల్లాలకు స్థానం

02

మహబూబాబాద్, భూపాలపల్లి, జనగామ జిల్లాలకు మహర్దశ పట్టింది. పరిపాలన, అభివృద్ధి అంశాల్లో మరో కీలక ముందడుగు పడింది. పట్టణీకరణను క్రమపద్ధతిలో ముందుకు తీసుకెళ్లేందుకు, సమగ్రమైన అభివృద్ధి చేపట్టేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఈ మూడు జిల్లాల్లో పట్టణ అభివృద్ధి ప్రాధికారిక సంస్థలను ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో కొత్తగా 28 యూడీఏలను ఏర్పాటు చేయగా అందులో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి మహబూబాబాద్, భూపాలపల్లి, జనగామకు చోటుదక్కింది. పట్టణాభివృద్ధి సంస్థలను ముందుకు నడిపించేందుకు జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వైస్ చైర్‌పర్సన్‌గా వ్యవహరించనున్నారు. అలాగే ప్రిన్సిపల్ సెక్రటరీ లేదా ఆయన నియమించే అధికారి సభ్యుడిగా ఉంటారు. మొత్తం ముగ్గురు రాష్ట్రస్థాయి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు కొనసాగనున్నారు. పట్టణ అభివృద్ధి సంస్థల ఏర్పాటుతో ఇకపై మానుకోట, జయశంకర్, జనగామ జిల్లా కేంద్రంతోపాటు మున్సిపాలిటీ వాటి పరిసర గ్రామాలు సమగ్రమైన అభివృద్ధికి అడుగులు వేయనున్నాయి. ఒకనాడు గ్రామ పంచాయతీలుగా, మండల కేంద్రాలుగా, తాలుకాగా, మున్సిపాలిటీగా, ఆ తర్వాత జిల్లా కేంద్రాలుగా అవతరించిన ఈమూడు జిల్లా కేంద్రాలు యూడీఏలుగా ఏర్పడనుండటంతో ఆయా జిల్లాల్లోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. - అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి



ఐ అండ్ పీఆర్ కమిషనర్‌గా హరీశ్ బాధ్యతల స్వీకరణ

శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, సిబ్బంది

06

కొత్తగూడెం మెడికల్ కాలేజీలో ఏసీబీ దాడి

- రూ. 3 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడిన కళాశాల ఏవో, జూనియర్ అసిస్టెంట్

04

బెట్టింగ్ యాప్‌లతో నష్టం..

- అప్పులు తీర్చడం కోసం చోరీలు
- నగరంలో వరుస దొంగతనాలు
- నిందితుడిని అరెస్టు..
- నగదు, వెండి, బంగారు ఆభరణాలు స్వాధీనం

05

బరితెగింపు!

ప్రభుత్వం కేటాయించిన ధాన్యం దర్జాగా సేల్

- సొంత అవసరాలకు నగదు వాడుకుని సీఎంఆర్ బకాయి
- ఎల్లుండితో ముగియనున్న గత ఖరీఫ్ సీఎంఆర్ డెలివరీ గడువు
- అయినా ఇప్పటికీ చాలా ఏసీకేల సీఎంఆర్ డెలివరీ చేయని మిల్లర్లు
- వారి మిల్లుల్లో కానరాని సర్కారు ధాన్యం నిల్వలు
- కస్టోడియన్ గా ఉండాల్సిన అధికారుల పాత్రపై చర్చ
- ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలువురు రైస్ మిల్లర్ల అక్రమ భాగోతంపై 'అక్షరదర్బార్' లో వరుస కథనాలు

03

రైస్ మిల్లర్లు పలువురు బరితెగించారు. తమకు ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని దర్జాగా పక్కదారి పట్టించారు. మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరీ చేయకుండా సర్కారు ధాన్యాన్ని అమ్మి సొమ్ము చేసుకున్నారు. 2023-24లో సర్కారు కేటాయించిన ధాన్యం నిల్వలు లేని సీఎంఆర్ బకాయి పడిన ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రైస్ మిల్లుల అక్రమ దందా, అధికారులు సహకరిస్తున్న తీరుపై 'అక్షరదర్బార్' లో రేపటి నుంచి వరుస కథనాలు.

– అక్షరదర్బార్, నిఘావిభాగం

మహార్దశ..

- పట్టణ అభివృద్ధి ప్రాధికారిక సంస్థలకు సర్కార్ గ్రీన్‌సిగ్నల్
- ఉమ్మడి వరంగల్‌లో మానుకోట, భూపాలపల్లి, జనగామ జిల్లాలకు స్థానం
- మానుకోట అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ (ముడా) పరిధిలో 159 గ్రామాలు
- భూపాలపల్లి అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ (బుడా) పరిధిలో 221..
- జనగామ అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ (జుడా) పరిధిలో 133 గ్రామాలు
- నోటిఫికేషన్ జారీచేసిన ప్రభుత్వం
- పరిపాలన, అభివృద్ధి అంశాల్లో మరో కీలక ముందడుగు
- హర్షం వ్యక్తంచేస్తున్న మూడు జిల్లాల ప్రజలు

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: మహబూబాబాద్, భూపాలపల్లి, జనగామ జిల్లాలకు మహర్దశ పట్టింది. పరిపాలన, అభివృద్ధి అంశాల్లో మరో కీలక ముందడుగు పడింది. పట్టణీకరణను క్రమపద్ధతిలో ముందుకు తీసుకెళ్లేందుకు, సమగ్రమైన అభివృద్ధి చేపట్టేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఈ మూడు జిల్లాల్లో పట్టణ అభివృద్ధి ప్రాధికారిక సంస్థలను ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో కొత్తగా 28 యుడీఏలను ఏర్పాటు చేయగా అందులో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి మహబూబాబాద్, భూపాలపల్లి, జనగామకు చోటుదక్కింది. పట్టణాభివృద్ధి సంస్థలను ముందుకు నడిపించేందుకు జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వైస్ చైర్‌పర్సన్‌గా వ్యవహరించనున్నారు. అలాగే ప్రిన్సిపల్ సెక్రటరీ లేదా ఆయన నియమించే అధికారి సభ్యుడిగా ఉంటారు. మొత్తం ముగ్గురు రాష్ట్రస్థాయి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు కొనసాగనున్నారు. పట్టణ అభివృద్ధి సంస్థల ఏర్పాటుతో ఇకపై మానుకోట, జయశంకర్, జనగామ జిల్లా కేంద్రంతోపాటు మున్సిపాలిటీ వాటి పరిసర గ్రామాలు సమగ్రమైన అభివృద్ధికి అడుగులు వేయనున్నాయి. ఒకనాడు గ్రామ పంచాయతీలుగా, మండల కేంద్రాలుగా, తాలుకాగా, మున్సిపాలిటీగా, ఆ తర్వాత జిల్లా కేంద్రాలుగా అవతరించిన ఈమూడు జిల్లా కేంద్రాలు యుడీఎఫ్‌లుగా ఏర్పడనుండటంతో ఆయా జిల్లాల్లోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ముడా పరిధిలో 4 మున్సిపాలిటీలు.. 159 గ్రామాలు

మహబూబాబాద్ అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ (ముడా) పరిధిలోకి 4 మున్సిపాలిటీలు, 159 గ్రామాలను చేర్చారు. గిరిజన జిల్లా మహబూబాబాద్‌లోని మహబూబాబాద్, డోర్నకల్, మరిపెడ, తొర్రూర్ మున్సిపాలిటీలతోపాటు ఆయా మండలాల్లోని 159 గ్రామాలు మహబూబాబాద్ పట్టణ అభివృద్ధి సంస్థ పరిధిలోకి రానున్నాయి. మానుకోట మండలంలో 18 గ్రామాలు, కురవి మండలంలో 15, కేసముద్రం మండలంలో 14, సీరోల్ మండలంలో 6, డోర్నకల్ మండలంలో 10, చిన్నగూడూరు మండలంలో 5, మరిపెడ మండలంలో 17, నరసింహులపేట మండలంలో 8, దంతాలపల్లి మండలంలో 10, నెల్లికుదురు మండలంలో 12, ఇనుగుర్తి మండలంలో 5, పెద్ద నాగారం మండలంలో 9, తొర్రూర్ మండలంలో 20 గ్రామాలు ముడా పరిధిలోకి రానున్నాయి.

బుడా పరిధిలో 221 గ్రామాలు

భూపాలపల్లి అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ (బుడా) పరిధిలో భూపాలపల్లి మున్సిపాలిటితీపాటు 221 గ్రామాలను చేర్చారు. జుడా పరిధిలో భూపాలపల్లి మండలంలో 19 గ్రామాలతోపాటు ములుగు ఘన్‌పూర్ మండలంలో 9, రేగొండ మండలంలో 11, కొత్తపల్లి గోరి మండలంలో 7, మొగుళ్లపల్లి మండలంలో 17, చిట్యాల మండలంలో 16, టేకుమట్ల మండలంలో 18, మల్హార్ మండలంలో 22, కాటారం మండలంలో 31, మహదేవ్‌పూర్ మండలంలో 32, పలిమెల మండలంలో 17, ముత్తారం మండలంలో 22 గ్రామాలు ఉన్నాయి.

జుడా పరిధిలో 133 గ్రామాలు..

జనగామ అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ (జుడా) పరిధిలో జనగామ మున్సిపాలిటీతోపాటు మొత్తం 133 గ్రామాలను చేర్చారు. జనగామ మండలంలో 19, లింగాల ఘనపురం మండలంలో 13, పాలకుర్తి మండలంలో 21, బచ్చన్నపేట మండలంలో 23, కొడకండ్ల మండలంలో 9, నర్మెట్ట మండలంలో 8, తరిగొప్పుల మండలంలో 8, దేవరుప్పుల మండలంలో 13, రఘునాథపల్లి 19 గ్రామాలు జుడా పరిధిలోకి రానున్నాయి.

కేసీఆర్.. ఎక్స్‌పైరీ మెడిసిన్

- బీఆర్ఎస్ అధినేతను రాజకీయంగా ఉనికి లేకుండా చేస్తాం
- కొడుకుతోనే తండ్రిని మర్చిపోయేలా చేశాం..
- హరీష్ రావును వాడి కేటీఆర్ ను ఫినిష్ చేస్తా..
- మాకు దీపావళి అంటే చిచ్చు బుడ్లు.. వాళ్లకు మాత్రం సారా బుడ్లు..
- సీఎం రేవంత్ రెడ్డి హాట్ కామెంట్స్

అక్షరదర్బార్, హైదరాబాద్: మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. కేసీఆర్ ఎక్స్‌పైరీ మెడిసిన్ అని విమర్శించారు. కేసీఆర్ రాజకీయ ఉనికి లేకుండా చేయడటమే తన టార్గెట్ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్‌తోనే కేసీఆర్‌ను మర్చిపోయేలా చేశామని, వన్ ఇయర్‌లో కొడుకు చేత తండ్రిని ఫినిష్ చేశానని అన్నారు. హరీష్‌రావును వాడి కేటీఆర్‌ను రాజకీయంగా లేకుండా చేస్తానని హాట్ కామెంట్స్ చేశారు. ఆ తర్వాత హరీష్‌రావును ఎలా డీల్ చేయాలో తమకు తెలుసునని చెప్పారు. ఈ సందర్భంగా కేటీఆర్, హరీష్ రావులకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. వాడపల్లి నుంచి వికారాబాద్ వరకు పాదయాత్ర చేస్తానని... కేటీఆర్, హరీష్ రావు కూడా తనతో కలిసి రావాలని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మూసీని అభివృద్ధి చేయాలో లేదో ప్రజలను అడుగుదామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇవాళ మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. బీఆర్ఎస్‌తోపాటు కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుపై హాట్ కామెంట్స్‌చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల విందుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ''మాకు దీపావళి అంటే చిచ్చు బుడ్లు.. వాళ్లకు మాత్రం సారా బుడ్లు'' అని విమర్శించారు. దీపావళి దావత్ అలా చేస్తారని తమకు తెలియదని ఎద్దేవా చేశారు. ఏమీ చేయకపోతే రాజ్ పాకాల ఎందుకు పారిపోయారు? అని ప్రశ్నించారు. ముందస్తు బెయిల్ ఎందుకు అడిగారని నిలదీశారు. ఇంటి దావత్‌లో క్యాసినో కాయిన్స్, విదేశీమద్యం ఎందుకని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

కీలక భేటీ..

- రేపు కుల గణనపై గాంధీభవన్‌లో సమావేశం
- పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన మీటింగ్
- హాజరుకానున్న మంత్రులు, విప్‌లు, డీసీసీల అధ్యక్షులు
- నవంబర్ 6 నుంచి 19 వరకు తెలంగాణలో కుల గణన..

అక్షరదర్బార్, హైదరాబాద్ : కుల గణనపై రేపు (బుధవారం) టీపీసీసీ గాంధీభవన్‌లో కీలక సమావేశం నిర్వహించనుంది. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన ఉదయం 10:30కు ఈ సమావేశం ప్రారంభం కానుంది. కుల గణన సమావేశంలో మంత్రులు, విప్‌లు, డీసీసీల అధ్యక్షులు పాల్గొననున్నారు. తెలంగాణ ప్రభుత్వం నవంబర్ 6వ తేదీ నుంచి 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా కుల గణన సర్వే నిర్వహించనున్న సంగతి తెలిసిందే. నవంబర్ 30వ తేదీలోగా పూర్తి చేయాలని ఇప్పటికే నిర్ణయించింది. ఈక్రమంలోనే గాంధీభవన్‌లో నిర్వహించే సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చేపట్టనున్న నేపథ్యంలో త్వరలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సభ ఏర్పాటు చేయాలని పీసీసీ నిర్ణయించింది. అన్ని కుల సంఘాల నేతలు, మేధావులు, ఉద్యమకారులతో నిర్వహించే ఈ సభకు రాహుల్ గాంధీని ముఖ్య అతిథిగా రావాలని ఆహ్వానించింది. మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల్లో బిజీగా ఉండటంతో వీలు చూసుకొని రాహుల్ హాజరుకానుండడంతో అందుకు సన్నాహంగా 30వ తేదీన టీపీసీసీ కుల గణన సమావేశం నిర్వహిస్తోంది.

నవంబర్ 6నుంచి కుల గణన

తెలంగాణలో కుల గణనకు రంగం సిద్ధమైంది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్మాత్మకంగా చేపట్టనున్న ఈ కార్యక్రమం నవంబరు 6 నుంచి ప్రారంభంకానుంది. దీనికి సంబంధించిన ప్రశ్నావళిని ప్రభుత్వం విడుదల చేసింది. మొత్తం 56 ప్రధాన ప్రశ్నలతోపాటు 19 అనుబంధ ప్రశ్నలతో కలిపి మొత్తం 75 ప్రశ్నలు ఖరారు చేశారు. పార్ట్–1లో యజమాని, కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలకు సంబంధించి 58 ప్రశ్నలుండగా.. పార్ట్–2లో కుటుంబ వివరాలకు సంబంధించి 17 ప్రశ్నలున్నాయి. మొత్తం 7 పేజీల్లో వీటిని పూరించాల్సి ఉంటుంది. కుటుంబ యజమానితోపాటు కుటుంబంలోని సభ్యులందరి వ్యక్తిగత వివరాలు సేకరించనున్నారు.

కాళేశ్వరం పీఎస్ లో ఓపెన్ హౌస్

అక్షర దర్బార్,మహాదేవపూర్: మండలంలోని కాళేశ్వరం పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఎస్సై చక్రపాణి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా కాళేశ్వరం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు పోలీస్ స్టేషన్ లో ఆయుధాల పనితీరును వివరించారు.

- క్యాష్ సొంత అవసరాలకు వాడుకుని సీఎంఆర్ బకాయి
- ఎల్లుండితో ముగియనున్న గత ఖరీఫ్ సీఎంఆర్ డెలివరీ గడువు
- అయినా ఇప్పటికీ చాలా ఏసీకేల సీఎంఆర్ డెలివరీ చేయని మిల్లర్లు
- వారి మిల్లుల్లో కానరాని సర్కారు ధాన్యం నిల్వలు
- కస్టోడియన్ గా ఉండాల్సిన అధికారుల పాత్రపై చర్చ
- ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలువురు రైస్ మిల్లర్ల అక్రమ భాగోతంపై 'అక్షరదర్బార్' లో వరుస కథనాలు

బరితెగింపు!

ప్రభుత్వం కేటాయించిన ధాన్యం దర్జాగా సేల్

అక్షరదర్బార్, నిఘావిభాగం : రైస్ మిల్లర్లు పలువురు బరితెగించారు. తమకు ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని దర్జాగా పక్కదారి పట్టించారు. మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరీ చేయకుండా సర్కారు ధాన్యాన్ని అమ్మి సొమ్ము చేసుకున్నారు. అయితే సీఎంఆర్ డెలివరీ కోసం ప్రభుత్వం నుంచి ఒత్తిడి వస్తుండటంతో కొందరు అందుబాటులో దొరుకుతున్న రేషన్ బియ్యం కొనుగోలు చేసి రీసైక్లింగ్ చేస్తుండటం ద్వారా, మరికొందరు ధాన్యం కొనుగోలు చేసి కొంత సీఎంఆర్ డెలివరీ చేసే పనిలో పడ్డారు. అయినా టార్గెట్ లో కొంత శాతం మాత్రమే డెలివరీ చేసి ఎక్కువ మొత్తంలో ప్రభుత్వానికి సీఎంఆర్ బకాయి ఉండిపోయారు. ఈ రైస్ మిల్లర్ల మిల్లుల్లో ప్రస్తుతం ధాన్యం నిల్వలు లేవు. ప్రభుత్వం కేటాయించిన ధాన్యం మాయమైంది. ముఖ్యంగా గత ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన సీఎంఆర్ డెలివరీకి సర్కారు పొడిగించిన గడువు కూడా గురువారంతో ముగిసిపోనుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు మొదలైంది. కొద్ది రోజుల నుంచి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుంది. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని సీఎంఆర్ కోసం రైస్ మిల్లర్లకు కేటాయించే విషయంలో ఈసారి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈనెల 26న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో గత ప్రభుత్వం మిల్లర్ల వద్ద భారీగా ధాన్యం నిలువ చేసిందని, దాదాపు రూ.20వేల కోట్ల విలువ చేసే ధాన్యం మిల్లర్ల వద్ద మిగిలిపోయిందనే చర్చ జరిగింది. ఫలితంగా ఇక నుంచి ధాన్యం కేటాయింపునకు క్లీన్ ఇమేజ్ ఉన్న మిల్లర్లను ఒకటో కేటగిరి, ప్రభుత్వం నోటీసులు ఇచ్చిన తర్వాత చెల్లింపులు చేసిన వారిని రెండో కేటగిరి, నోటీసులు ఇచ్చినా ముందుకు రాకపోవడంతో రికవరీ చర్యలు తీసుకున్న మిల్లర్లను మూడో కేటగిరీలో చేర్చినట్లు కేబినెట్ అనంతరం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. డిఫాల్టర్లను పూర్తిగా ధాన్యం సేకరణకు దూరంగా పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రకటించారు. దీంతో ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆయా కేటగిరీలోకి వచ్చే రైస్ మిల్లుల జాబితాలో ఉండేవి, డిఫాల్టర్ లిస్ట్ లో ఉండే రైస్ మిల్లులేవనేది సర్వత్రా చర్చనీయాంశమైంది. అంతేకాదు ప్రభుత్వం కేటాయించిన ధాన్యం నిల్వలు వివిధ రైస్ మిల్లుల్లో లేవని తేలిన తరుణంలో రైస్ మిల్లర్లు సర్కారు ధాన్యాన్ని మార్కెట్ కు తరలించి అమ్ముకుంటుంటే కస్టోడియన్ గా ఉండాల్సిన పౌర సరఫరాల శాఖ అధికారులు ఏం చేశారు?, బాధ్యులైన అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకునే అవకాశం ఉందా? అనేది కూడా ఇపుడు హాట్ టాపిక్ గా మారింది. ప్రస్తుతం ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రారంభం అవుతుండటం, కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు కేటాయింపుపై ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోవటం, 2023-24లో సర్కారు కేటాయించిన ధాన్యం నిల్వలు లేని సీఎంఆర్ బకాయి పడిన ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రైస్ మిల్లుల అక్రమ దందా, అధికారులు సహకరిస్తున్న తీరుపై 'అక్షరదర్బార్' లో నేటి నుంచి వరుస కథనాలు.

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

అక్షర దర్బార్,శాయంపేట : హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పెద్దకోడేపాక గ్రామానికి చెందిన రిటైర్డ్ హెడ్మాస్టర్ పెంచల ఆగయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి ఇంటికి వెళ్లి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని భూపాల్ పల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లావుడియా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్

కిషన్ నాయక్ కుటుంబానికి మాజీ జెడ్పీటీసీ పరామర్శ

అక్షర దర్బార్,తొర్రూరు: మండలంలోని కొమ్మనపల్లి తండా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు భూక్యా కిషన్ నాయక్ గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న తొర్రూరు మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ మంగళవారం వారి స్వగృహానికి వెళ్లి, కిషన్ నాయక్ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గణేష్, కొమ్మనపల్లి తండా గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు బాసు, మండల నాయకుడు లేగల వెంకట్ రెడ్డి, నాయకులు భూక్యా మోహన్, మంగ్యా, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

ధనలక్ష్మి అలంకరణలో మహాలక్ష్మి అమ్మవారు

వరంగల్ : వరంగల్ నర్సంపేట రోడ్డులోని హోల్ సేల్ కాంప్లెక్స్ మహాలక్ష్మి ఆలయంలో ధన త్రయోదశిని పురస్కరించుకొని మంగళవారం సాయంత్రం శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని ధనలక్ష్మిగా అలంకరించినట్లు ఆలయ అర్చకులు అన్నవజ్జల భరత్ కుమార్ తెలిపారు. అలంకరణ, పూజా కార్యక్రమాల అనంతరం అమ్మవారికి 365 రకాల నైవేద్యాలను సమర్పించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకుని ప్రసాదాన్ని స్వీకరించారు.

రేగొండ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్

అక్షర దర్బార్,రేగొండ :మండలంలోనీ పోలీస్ స్టేషన్ లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సందీప్ కుమార్,హాజరై విద్యార్థులకు ఆయుధాల పై పలు విషయాలు తెలియజేశారు.పోలీస్ స్టేషన్ విధులు, బాధ్యతలు, డయల్ 100 తదితర అంశాలను వివరించారు. ఆయుధాలు ఏకే 47, గన్, మెటల్ డిటెక్టర్ ఎలా వాడుతారో తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆయుధాల గురించి వివరిస్తున్న ఎస్ఐ సందీప్ కుమార్

కాళేశ్వరంలో విద్యార్థులకు ఆయుధాల గురించి వివరిస్తున్న ఎస్ఐ చక్రపాణి

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

కొత్తగూడెం మెడికల్ కాలేజీలో ఏసీబీ దాడి

రూ. 3 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడిన కళాశాల ఏవో, జూనియర్ అసిస్టెంట్

అక్షరదర్బార్, కొత్తగూడెం: కొత్తగూడెం మెడికల్ కాలేజీలో అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించ◌ారు. రూ.3 లక్షలు లంచం తీసుకుంటుండగా మెడికల్ కళాశాల ఏవో ఖలీల్, జూనియర్ అసిస్టెంట్ సుధాకర్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ వై రమేష్ కథనం ప్రకారం.. మెడికల్ కాలేజీలోని ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ సాలరీ బిల్లుల కోసం ఏవో ఖలీల్ రూ. 7 లక్షలు డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు. దీంతో మంగళవారం కళాశాలలో రూ. 3లక్షలు లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కేసు నమోదుచేసి ఏసీబీ కోర్టులో హాజరుపర్చారు.

మహారాష్ట్రకు అక్రమంగా ఎరువుల రవాణా

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సురేష్

అక్షర దర్బార్, మహాదేవపూర్:మండలంలోని ఎరువుల దుకాణాల నుండి మహారాష్ట్రకు అక్రమంగా ఎరువులను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ ఆరోపించారు. దుకాణా దారులు ఈ ప్రాంత రైతులకు ఎరువులను అందించకుండా పొరుగునే ఉన్న మహారాష్ట్రకు ఎక్కువ ధరలకు విక్రయించి ఈ ప్రాంత రైతులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. నాసిరకం ఏరువులను విక్రయిస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారని అన్నారు. మండలంలోని వ్యవసాయ శాఖ అధికారులు అవేమీ పట్టించుకోకుండా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ ఎరువుల రవాణాను అడ్డుకోవాలని కోరారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి

అక్షర దర్బార్, పరకాల : టీపీటీఎఫ్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నడికూడ మండలంలోని నడికూడ, చర్లపల్లి, నార్లాపూర్, సర్వాపురం, ధర్మారం, రాయపర్తి, పులుకుర్తి పాఠశాలల్లో సమావేశాలు ఏర్పాటు చేసి విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్ మాట్లాడుతూ ఇటీవల ఏర్పాటు చేసిన కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల జాప్యం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముత్యాల రఘుపతి, ప్రధాన కార్యదర్శి గొడిశాల సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రగిరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇండ్లు..

- నవంబర్ 1, 2 తేదీల్లో పథకం ప్రారంభం
- మొదటి దఫాలో నియోజకవర్గానికి 3,500 ఇండ్లు
- విడతల వారీగా అర్హులందరికీ మంజూరు
- పత్తి కొనుగోళ్లల్లో రైతులకు ఇబ్బందులు కలగొద్దు
- వేబ్రిడ్జి కాంటాలో తేడా వస్తే మిల్లు సీజ్ చేయిస్తాం..
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- ఖమ్మం జిల్లా తిర్మలాయపాలెం మండలంలో పర్యటన

అక్షరదర్బార్, ఖమ్మం: కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హత గల పేదలందరికీ దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమాన్ని వచ్చేనెల 1, 2 తేదీల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. మొదటి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు ఇవ్వనున్నట్లు వెల్‌డించ◌ారు. ఇవాళ ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో మంత్రి పర్యటించారు. సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోళ్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. సీసీఐ నిబంధనల ప్రకారం రైతులు పత్తిని తీసుకురావాలి. కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. అన్నదాత ఫిర్యాదు చేస్తే అధికారులపై చర్యలు తీసుకుంటాం. అన్నదాతలకు ఎక్కడా నష్టం కలగకుండా చూడాలి. వారి అవసరాలు, కష్టాలు తీర్చాల్సిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వంపై ఉంది'' అని పొంగులేటి అన్నారు. అదేవిధంగా రైతులకు పండించిన సన్నరకం వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నామని మంత్రి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని అన్నారు. వేబ్రిడ్జి కాటాలో తేడా వస్తే మిల్లు సీజ్ చేయిస్తామని పొంగులేటి హెచ్చరించారు. తెలంగాణలో ఇప్పటికే రూ.18 వేల కోట్ల రుణ మాఫీ చేశామని అర్హులైన రైతులందరికీ రుణ మాఫీ చేస్తామని మంత్రి తెలిపారు. డిసెంబర్‌లోపే రూ.13 వేల కోట్ల రుణమాఫీ అమలు చేస్తామని మంత్రి తెలిపారు.

ఉద్యమకారుల ఐక్యతే టీయూ జేఏసీ లక్ష్యం

టీజేఎస్ రాష్ట్రఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్

మాట్లాడుతున్న అంబటి శ్రీనివాస్

అక్షర దర్బార్, దుగ్గొండి: ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు తెలంగాణ ఉద్యమకారుల ఐక్యతే టీయూ జేఏసీ లక్ష్యమని టీజేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని గిర్నిబావిలో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో టీజేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమించి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులందరినీ ఏకం చేసి వారి త్యాగాలను ప్రభుత్వం గుర్తించేటట్లు చేయడమే టీయూ జేఏసీ ప్రధాన లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ కన్వీనర్ గుంటి రామచందర్, సెక్రెటరీ సాంబరాతి మల్లేశం, బొనగాని రవీందర్, బందెల సదానందం పరుపాటి రగోతం రెడ్డి సద్దియిల్ రెడ్డి బత్తుల ఐలయ్య అనుముల రమ సంధ్య పాల్గొన్నారు

'శ్రీ వివేకవర్ధిని'లో ఘనంగా దీపావళి

అక్షర దర్బార్, కేసముద్రం : మండలంలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ లో మంగళవారం దీపావళి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ నరకాసుర సంహారం చేశారు. అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ..చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపావళి పర్వదినాన్ని జరుపుకుంటారన్నారు. విద్యార్థులు శ్రీకృష్ణుడి,సత్యభామ నరకాసురుని వేషాలతో చేసిన ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం పటాసులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్ కుమార్ పాల్గొన్నారు.

సర్టిఫికెట్ అందజేస్తున్న డీసీపీ రవీందర్

పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివి

- ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్
- రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని జీఎంఆర్ ఫంక్షన్ హాల్లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం మెగా రక్తదాన శిబిరాన్ని పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ ప్రారంభించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమర వీరుల త్యాగాలు జాతి ఉన్నంత వరకు గుర్తిండిపోతాయని అన్నారు. ప్రజల రక్షణే ధ్యేయంగా ప్రతి పోలీసు పని చేయడమే అమరవీరులకు ఇచ్చే నిజమైన నివాళి అని ఏసీపీ కిషోర్ కుమార్ పేర్కొ న్నారు. శిబిరంలో 106 యూనిట్ల రక్తాన్ని రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సేకరించారు. కార్యక్రమంలో పరకాల సీఐ క్రాంతి కుమార్, ఎస్సై రమేష్, ఆత్మకూరు సీఐ సంతోష్, ఎస్సై పరమేష్, దామర ఎస్సై అశోక్, శాయంపేట ఎస్సై ప్రమోద్ కుమార్, పరకాల సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

అక్షర దర్బార్, మహాదేవపూర్ : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మహాదేవపూర్ సీఐ రామచంద్రారావు అన్నారు. మంగళవారం పాఠశాల విద్యార్థులకు మహాదేవపూర్ పోలీస్ స్టేషన్లో పోలీస్ విధులు, ఆయుధాల పనితీరుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రికవరీ చేసిన నగలను పరిశీలిస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

బెట్టింగ్ యాప్‌లతో నష్టం..

అప్పులు తీర్చడం కోసం చోరీలు

నగరంలో వరుస దొంగతనాలు

నిందితుడిని అరెస్టు..

నగదు, వెండి, బంగారు ఆభరణాలు స్వాధీనం

అక్షరదర్బార్, హన్మకొండ: బెట్టింగ్ యాప్‌ల కారణంగా నష్టపోయి చివరికి చోరీలకు పాల్పడతున్న దొంగను సీసీఎస్, కెయూసి పోలీసులు సంయుక్తంగా మంగళవారం అరెస్టు చేశారు. నిందితుడి నుండి పోలీసులు సూమారు రూ. 28 లక్షల 50 వేల రూపాయల విలువగల 334 గ్రాముల బంగారు, ఒక కిలో 640 గ్రాముల వెండి అభరణాలు, 13 వేల రూపాయల నగదు, ఒక ద్విచక్రవాహనం, సెల్‌ఫోన్, చోరీలకు ఉపయోగించే సాధనాల స్వాధీనం చేసుకున్నారు. అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడించారు. రాయపర్తి మండలానికి చెందిన కొండపల్లి ధర్మరాజు ప్రస్తుతం హనుమకొండ సుబేదారి, పోస్టల్ కాలనీలో నివాసం వుంటున్నాడు. డిగ్రీ పూర్తి చేసి కొద్దికాలం బిర్యానీ సెంటర్ నిర్వహించి నష్టపోవడంతో మకాం మార్చాడు. అన్‌లైన్ బెట్టింగ్ అడటం ద్వారా నష్టపోయి, తీసుకున్న రుణాలకు వాయిదాలు చెల్లించ లేక పూర్తిగా అప్పులయ్యాడు. దీంతో నిందితుడు తన అప్పులను తీర్చడంతోపాటు సులభంగా డబ్బు సంపాదించాలని దొంగగా మారాడు. తన ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ పగటి వేళ తాళం వేసి వున్న ఇండ్లను గుర్తించి రాత్రి సమయాల్లో చోరీలకు పాల్పడేవాడు. ఇదే రీతిలో నిందితుడు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 17 చోరీలకు పాల్పడ్డాడు. ఈ చోరీలపై అప్రమత్తమైన పోలీసులు సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందాలను రంగంలోకి దింపారు. పక్కా సమాచారం కేయూ క్రాస్‌లో నిందితుడిని అరెస్ట్‌చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

ఆర్డీవో ఉమారాణికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట ఆర్డీవోగా ఉమారాణి

అక్షర దర్బార్, నర్సంపేట: నర్సంపేట రెవెన్యూ డివిజనల్ అధికారిగా ఉమారాణి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సివిల్ సప్లై కార్పొరేషన్ లో పనిచేసిన ఉమారాణి నర్సంపేటకు ఆర్డిఓగా బదిలీపై రాగా ఇక్కడ పని చేసిన ఆర్టీవో కృష్ణవేణి కూడాకు బదిలీపై వెళ్లారు. నూతనంగా ఆర్డిఓ గా బాధ్యతలు చేపట్టిన ఉమారాణి గతంలో ఇక్కడ తహసిల్దారుగా బాధ్యతలు నిర్వహించారు. ఈ మేరకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ సమస్యలు లేని డివిజన్ గా నర్సంపేటను నిలూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట తాహసిల్దార్ రాజేష్ తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

అతిథి అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షుడు సమ్మయ్య

అక్షర దర్బార్, రేగొండ: జయశంకర్ భూపాలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకుల సమస్యల ను వెంటనే పరిష్కరించాలని,అదేవిధంగా పెండింగ్ వేతనాలను మంజూరు చేయాలని జిల్లా అధ్యక్షులు కె.సమ్మయ్య అన్నారు.ఈ మేరకు మంగళవారం వారు ప్రభుత్వ జూనియర్ కళాశాల జయశంకర్ భూపాలపల్లి లో జరిగిన అత్యవసర సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నాకర్ ఆద్వర్యం లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు సమ్మయ్య హాజరై మాట్లాడారు.రాష్ట్ర వ్యాప్తంగా 1654 మంది అతిథి అధ్యాపకులు చాలీ చాలని వేతనాలతో పేద మధ్య తరగతి విద్యార్థుల కు విద్యా బోధన చేస్తున్నారని, కళాశాలలు ప్రారంభమై 5 నెలలు గడుస్తున్నా ఇంతవరకు వేతనాలు విడుదల చేయలేదని, ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న 5 నెలల వేతనాలను చెల్లించాలని కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో పొందుపరిచిన విధంగా 42000/- నెల వేతనం సంవత్సరం మొత్తం ఇచ్చే విధంగా అమలు చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న 5 ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 16 మంది అతిథి అధ్యాపకులు సుమారుగా 11 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని హైకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వ పెద్దలు ఇప్పటికైనా ఆలోచించి రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, సీతక్క, కొండ సురేఖ, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, లను గాంధీ భవన్ లో కలిసి విన్నవించు కోవడం జరిగిందన్నారు.కోదండరాం,తీన్మార్ మల్లన్న వంటి వారి సలహా మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సూపర్ న్యూమరి పోస్టులు క్రియేట్ చేసి పనిచేస్తున్న అతిథి అధ్యాపకుల జీవితాలు కాపాడాలని కోరారు.ఈ సమావేశం లో జిల్లాలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులు దేవేందర్, చిన్నయ్య,రాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే

పోలీసు విధులపై అవగాహనకు ఓపెన్ హౌస్ ఏర్పాటు

భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్,భూపాలపల్లి: విద్యార్థులకు పోలీసు వీధుల పట్ల అవగాహన కోసమే ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ (ఫ్లాగ్ డే) వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఓపెన్‌హౌస్ కార్యక్రమం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఎస్పీ కిరణ్ ఖరే పాల్గొని, ఓపెన్ హౌస్ కార్యక్రమం ప్రారంభించారు. భూపాలపల్లి పట్టణానికి చెందిన దాదాపు 500 మంది విద్యార్థులు ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎస్పీ కిరణ్ ఖరే స్వయంగా పిల్లలకు పోలీసులు ఉపయోగించే ఆయుధాలు, నూతన చట్టాలు, షీ టీమ్స్, భరోసా సెంటర్స్, కమ్యూనికేషన్ సిస్టం, ఫింగర్ ప్రింట్ డివైస్ వల్ల కలిగే ఉపయోగాలు, డాగ్ స్క్వాడ్, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (ఆపరేషన్) బోనాల కిషన్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు నగేష్, కిరణ్, రత్నం, శ్రీకాంత్, ఆర్ఎస్ఐలు,, జిల్లా పరిధిలోని ఎస్సైలు పాల్గొన్నారు. వివిధ పాఠశాల కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న సీఐ జగదీష్

అన్నదానం అభినందనీయం

తొర్రూరు సీఐ జగదీష్

అక్షర దర్బార్,తొర్రూరు: పట్టణ కేంద్రంలో పేద ప్రజలకు ప్రతి మంగళవారం అన్నదాన కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని తొర్రూరు సీఐ జగదీష్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని జయశంకర్ సర్కిల్ లో మదర్ వలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐ జగదీష్ హాజరై మాట్లాడుతూ... గత తొమ్మిది సంవత్సరాల కాలం నుండి మండలంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ మన్ననలు పొందుతున్న స్వచ్ఛంద సంస్థ 3 నెలల కాలంగా పుట్టిన రోజు, వివాహాది శుభకార్యాలు పురస్కరించుకుని దాతలను భాగస్వామ్యులు చేస్తూ ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో మదర్ వలంటరీ ఆర్గనైజేషన్ ఫౌండర్ సిరికొండ విక్రమ్ కుమార్, సంస్థ ప్రతినిధులు కొత్త వెంకట్ రెడ్డి, మియాపురం రమాకాంత్, కాసోజు రాజేష్, మద్దెల సంతోష్, ఎనమాల శ్రీధర్, నక్క మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

'ఇందిరమ్మ' కమిటీల్లో పారదర్శకత ఏదీ..?

- హస్తం నాయకులదే ప్రధాన పాత్ర?
- 40 గ్రామాల్లో సిద్ధమైన కమిటీల జాబితా
- అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో కమిటీలు?
- ఎమ్మెల్యే క్యాంప్ నుంచి కలెక్టర్ ఆఫీసుకు చేరిన తుది జాబితా
- కమిటీల్లో వారిదే కీరోల్...?
- తుది జాబితాపై కలెక్టర్ ప్రక్షాళన చేపట్టాలంటున్న ప్రజా,రాజకీయ సంఘాలు

అక్షర దర్బార్, కేసముద్రం : ప్రజాపాలన అందిస్తామని గప్పాలు కొట్టిన పార్టీ.. పేదల నోట్లో మన్ను కొడుతుందా అనే విమర్శలు వెలువుత్తుతున్నాయి.ఈ తరుణంలో.. రాష్ట్ర ప్రభుత్వానికి మరో చెదిరిపోని మచ్చ వచ్చిపడనుందా..? గత కాంగ్రెస్ పాలనలో అవినీతికి కేరాఫ్ అనే ఆరోపణలో 2014లో స్వయంగా తెలంగాణ ఇచ్చిన పార్టీ అయినా.. రాష్ట్రంలో అధికారం కోల్పోయింది.సుమారు పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఆరు గ్యారెంటీలను ప్రజల ముందుకు తీసుకొచ్చింది.అయితే ఇందులో ప్రధానంగా.. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల జీవితాలలో వెలుగులు నింపేది.గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లు అంటూ.. పెద్దఎత్తున ప్రచారం ఆర్భాటం చేసి ఆకరికి పేదలకు ఇవ్వలేని దుస్థితిలో తీవ్ర విమర్శలను ఎదుర్కొంది.ఇదే తరుణంలో.. పదేళ్ల తర్వాత ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్‌లో కూడా.. ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టగా.. అందుకు అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల కమిటీల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఆయా నియోజకవర్గాలలో చర్యలు తీసుకుంది.ప్రతి గ్రామం నుంచి ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను నియమించాలని,ఆ కమిటీలే... అర్హుల ఎంపీకలో ప్రధాన భూమిక పోషించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల్లో వెల్లడించింది.ఈ నేపథ్యంలో.. అసలైన పేదలను ఎంపిక చేసే ఈ కమిటీల్లో కేవలం అధికార పార్టీ నాయకులే ఉంటున్నారనే విమర్శలు బహిరంగంగానే వెలువడుతున్నాయి.

మహబూబాద్ జిల్లాలోని ఉమ్మడి కేసముద్రం మండల పరిధిలో.. 40 గ్రామాలు ఉండగా.. ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల కమిటీలు ఇప్పటికే పూర్తయినట్టుగా తెలుస్తోంది.నిగూడంగా.. బాహ్య ప్రపంచానికి తెలియకుండా అధికారులు,అధికార ముఖ్య నాయకులు.. ఒక్కటై.. ఈతతంగాన్ని పూర్తి చేశారని సమాచారం. దీంతో విపక్షాలు అధికార పార్టీ తీరుపై దుమ్మెత్తి పోస్తున్నాయి.గత ప్రభుత్వానికి ఇప్పటి ప్రభుత్వానికి తేడా లేకుండా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు.

- ఇందిరమ్మ ఇండ్ల కమిటీ నిర్మాణం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం.. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ఏడుగురుతో నిర్మాణం జరగాలి.గ్రామ సర్పంచ్ లేదా స్పెషల్ ఆఫీసర్ కమిటీ చైర్మన్ కాగా.. ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి కన్వీనర్‌గా ఉంటారు.ఇక సభ్యులుగా.. స్వయం సహాయక సంఘాల మహిళలతో పాటు.. గ్రామాభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషించే మరో ముగ్గురిని ఎంపిక చేయాల్సి ఉంటుంది.ఈ ముగ్గురిలో కూడా ఒకరు బీసీ వ్యక్తులు ఉండాలని,మరో ఇద్దరిలో తప్పనిసరిగా ఒకరు ఎస్సీ లేదా ఎస్టీ సామాజిక వర్గం నుంచి ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది....

- కమిటీల్లో క్యాంప్ పాలిటిక్స్

ప్రభుత్వం వెల్లడించిన ఉత్తర్వులు స్పష్టంగా ఉన్నప్పటికీ.. అధికారులు,నాయకులు వాటిని బేఖాతరు చేశారట.. మండల పరిధిలోని 40 గ్రామాలలో ముఖ్య నాయకుల ఇళ్లలో కూర్చునే కమిటీలను ఫైనల్ చేశారని తెలుస్తోంది. వీటినే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుకు పంపారని.. అక్కడ తుదిరూపు దిద్ది.. అయినవారు కానీ వారిని గుర్తించి.. కమిటీలను ఖరారు చేశారని తెలుస్తోంది. క్యాంప్ ఆఫీసులో ఫైనల్ అయిన కమిటీల జాబితానే.. స్థానిక ఎంపీడీవో ఆఫీసు నుంచి కలెక్టర్ కార్యాలయంకు చేరాయని విశ్వసనీయ సమాచారం. మరోవైపు.. సర్పంచ్, స్పెషల్ ఆఫీసర్ లేని చోట.. ప్రభుత్వ పెద్దల అనుచరులే ఈ కార్యం పూర్తి చేసారట.

- పేదలకు న్యాయం జరిగేనా..?

కమిటీలలో అంతా వారే ఉండగా.. దొంగదొరికేది ఎట్లా.. బాధితుడికి న్యాయం జరిగేది ఎట్లా అనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఓ విపక్ష నాయకుడు కమిటీల్లో లేరు. ఓ యువజన సంఘాల నాయకులు కమిటీలో లేరు. ఆఖరికి స్వచ్ఛందంగా ఉన్న నేతలు కూడా కమిటీలలో చోటు దక్కలేదు.దీంతో.. పేదోడికి ఎలా న్యాయం జరుగుతుందనే ప్రశ్న బలంగా వినిపిస్తోంది. అర్హుల ఎంపిక చేయడం కంటే.. అధికార నాయకుల మద్దతుదారులకే లబ్ది చేకూర్చే ఎత్తుగడే ఈ కమిటీలు అనే ఆరోపణలు వెలువడుతోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా.. గ్రామ జ్యోతి కమిటీలు వేసి ఒరగబెట్టింది కూడా ఏం లేదు. గ్రామ జ్యోతి కమిటీల్లో, రైతు సమన్వయ సమితీల్లో, హరితహారం కమిటీలలో కూడా గులాబీ దండునే నింపేసింది.ఆకరికి ఆయా కమిటీల నిర్వాకం మూలంగా.. అనేక మంది పేదలు నష్టపోయిన దుస్థితి.మండలంలో కొన్ని చోట్ల పంపిణీ చేసిన డబుల్ బెడ్ రూం ఇళ్లలోకూడా బీఆర్ఎస్ ఏర్పాటు చేసుకున్న కమిటీలకు,గులాబీ పార్టీల మద్ధతుదారులకే దక్కాయనే విమర్శ ఉంది. ఇప్పుడు తాజాగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా.. నిరుపేదలకు న్యాయం చేయాలనే ఆకాంక్షతో ముందుకు వెళ్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఈ కమిటీల నియామకం మచ్చగా మారనుంది.గతానికి ఇప్పటికి ఏమాత్రం తీసిపోకుండా ఈ కమిటీలు వ్యవహారిస్తాయని రాజకీయ వర్గాల్లో ఇప్పుడు జరుగుతున్న చర్చ.

- ప్రజాపాలన ఆర్జీలపై కీ రోల్....

రాష్ట్ర ప్రభుత్వం.. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించింది. ఒక్కో గ్రామ పంచాయతీ వేదికగా.. ఆర్జీలను స్వీకరించింది.ఆరు గ్యారెంటీలకు అప్లయ్ చేసుకునేందు.. ఈ ఆర్జీలను ఫిల్ చేసి మండల అధికారులకు అప్పగించారు. ఈ ప్రజాపాలనలో అనేక మంది నిరుపేదలు.. మండల పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ఆర్జీలు పెట్టుకున్నారు. ఇప్పుడు ఈ ఆర్జీల్లో అసలైన అర్హులను గుర్తించే పని అధికారులు చేయాలి.కానీ.. ఇప్పుడు ఏర్పడిన ఇందిరమ్మ ఇళ్ల కమిటీలే అర్హులను గుర్తించనున్నాయి. దీంతో కాంగ్రెస్ అనుచరులకు, మద్దతుదారులకు, పైరవీకారులకు మాత్రమే ఇళ్లు దక్కుతాయనే అనుమానాలు రేకెత్తుతున్నాయి.

తుది జాబితాపై ప్రక్షాళన చేపట్టాలి

మండలం పరిధిలోని 40 గ్రామాల్లో ఏర్పడిన ఇందిరమ్మ ఇళ్ల కమిటీల జాబితా ఎమ్మెల్యే ఆఫీసు నుంచి కలెక్టర్ ఆఫీసుకు చేరాయని విశ్వసనీయ సమాచారం.జిల్లా కలెక్టర్ ఆమోదం పొందితే..ఆ కమిటీలు వాటి పని వారు చేసుకుంటూ పోతారు. అయితే.. జిల్లా కలెక్టర్.. ఈ జాబితాలపై వెలువడుతున్న విమర్శలను,ఆరోపణలను పరిగణలోకి తీసుకొని.. తక్షణమే ప్రక్షాళన చేపట్టాలని కేసముద్రం ప్రజానాయకులు,రాజకీయ,కుల సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం.. పేదలకు న్యాయం చేయాలనే ఆలోచనలతో ఇందిరమ్మ ఇళ్ల కమిటీలకు శ్రీకారం చుడితే.. కొందరు స్వార్ధంగా వ్యవహరించి ప్రజాపాలనకు మచ్చ తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని అధికార కాంగ్రెస్ నాయకులే చెప్తున్నారు.ఇప్పటికైనా.. జిల్లా కలెక్టర్.. ప్రక్షాళన చేపట్టి.. ప్రభుత్వ అధికారులతో క్షేత్రస్థాయిలో విచారణ చేప్టటిన తర్వాతే కమిటీలకు ఆమోదం తెలపాలని,అప్పుడే ఫైనల్ జాబితాను ప్రభుత్వానికి అందించాలని డిమాండ్ చేస్తున్నారు.

ఐ అండ్ పీఆర్ కమిషనర్ గా

హరీష్ బాధ్యతల స్వీకరణ

శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

అక్షరదర్బార్, హైదరాబాద్: రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలశాఖ ప్రత్యేక కమిషనర్‌గా హరీష్ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ ఎం హనుమంతరావ్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో హరీష్‌ను స్పెషల్ కమిషనర్‌గా ప్రభుత్వం నియమించింది. ఇదివరకు హరీష్ రెవెన్యూ జాయింట్ సెక్రటరీగా విధులు నిర్వర్తించారు. తాజాగా ప్రభుత్వం 13 మంది ఐఏఎస్‌లను ట్రాన్స్‌ఫర్ చేసింది. ఈ క్రమంలో ఎస్ హరీష్‌ను ఐ

అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్‌గా నియమించింది. అదనంగా రెవెన్యూశాఖ జాయింట్ సెక్రటరీ బాధ్యతలు అప్పగించింది. ఈసందర్భంగా హరీష్‌కు సమాచార, పౌర సంబంధాలశాఖ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

మహిళా సంక్షేమమే ధ్యేయం

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

అక్షర దర్బార్, నర్సంపేట/దుగ్గొండి : ఇందిరమ్మ పాలనలో మహిళలను కోటీశ్వరులను చేయడమే ధ్యేయమని నర్సంపేట ఎమ్మెల్యే మంత్రి అన్నారు. మంగళవారం నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 11 గ్రామాలకు చెందిన 55 గ్రూపుల మహిళా స్వయం సహకార సంఘాలకు రూ.ఐదున్నర కోట్ల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకుల సహకారం తీసుకుని వడ్డీ లేని రుణాలను పూర్తిస్థాయిలో అందజేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాని సద్వినియోగపరుచుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని సూచించారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ..

మండలంలోని గిర్నిబావి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ అనుముల రాజిరెడ్డి తల్లి అనువుల రాధమ్మ అనారోగ్యంతో మృతి చెందగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించారు. ఆయనవెంట నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి ,దుగ్గొండి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్ రెడ్డి,గిర్నిబావి గ్రామ పార్టీ అధ్యక్షులు పెండ్లి వెంకటేశ్వర్లు,నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ హింగే రామారావు,మండల పార్టీ ప్రధాన



కార్యదర్శి ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి ,వెంకటాపురం మాజీ సర్పంచ్ హింగోలి రాజేశ్వర్ రావు ,సీనియర్ నాయకులు మట్టరాజు,,పొగాకు వెంకన్న,యార నర్సిరెడ్డి,ఆవుల నరసింహరెడ్డి, తిరుపతి, మంజ్య ,బండారి ప్రకాష్,అమ్మ రోహిత్ ,డ్యాగం శివాజీ,గోపి, మండల,గిర్నిబావి గ్రామ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.